జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 26-7-2026 www.prajajyothinews.com పేజీలు : 8





## హరినామస్మరణతో మారుమోగిన దేవలమ్మ నాగారం

- ఆది మహావిష్ణు ఆలయంలో 'తొలి ఏకాదశి' వేడుకలు.. పోటెత్తిన భక్తజనం
- వైభవంగా సుదర్శన నరసింహ హోమం, ప్రత్యేక పూజలు

చౌటుప్పల్, జులై 25 (ప్రజాజ్యోతి): పవిత్రమైన తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారంలోని శ్రీ ఆది మహావిష్ణు దేవాలయానికి భక్తజనం పోటెత్తింది.

మిగతా 2లో...



# ఆయిల్‌పామ్ సాగు వైపు మొగ్గు

### ఎల్‌నినో ప్రభావంతో పెరుగుతున్న సాగు

నల్గొండ, జులై 25 : ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు కురవడం లేదు. సంప్రదాయ పంటల సాగు సవాల్‌గా మారుతున్న నేపథ్యంలో జిల్లా రైతులు ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ సాగు వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రభుత్వ ప్రోత్సాహం, ఎకరానికి 50 వేల రూపాయల వరకు సబ్సిడీ అందిస్తుండడం, గిట్టుబాటు ధరలు లభిస్తుండడంతో యేటా ఆయిల్‌పామ్ విస్తీర్ణం పెరుగుతున్నది. నాలుగేళ్లుగా జిల్లాలో ఆయిల్‌పామ్ సాగుకు రైతులు శ్రీకారం చుట్టగా, ఇప్పటి వరకు 900 ఎకరాల్లో పంట కోతకు రావడం గమనార్హం. జిల్లాలో ఉన్న భూములు సైతం సాగుకు అనుకూలంగా ఉండడం, ఆయిల్‌పామ్‌తో పాటు మధ్యలో అంతర పంటలు సాగు చేసుకునే అవకాశం ఉండడంతో రైతులు ఆ పంటపై దృష్టి సారిస్తున్నారు. 2026-27 సంవత్సరానికి గాను జిల్లాలో 1150 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేయించాలని ప్రభుత్వం లక్ష్యం విధించింది. ఇప్పటి వరకు 428 ఎకరాల్లో రైతులు తమ పంట పొలాల్లో ఆయిల్‌పామ్ మొక్కలను నాటారు. ఈ నేపథ్యంలో పత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ సాగు చేపట్టాలని సంబంధిత శాఖాధికారులు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో రైతులు ముందుకు వస్తున్నారు.

### సంక్షేమమే శ్వాసగా..

## అభివృద్ధి పథంలో నాగార్జునసాగర్

- పులిమామిడిలో అంగన్వాడీ కేంద్రం ప్రారంభం
- కోలాహలంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు
- ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి



4 లో..



### బూడిద, పొట్టు కాలుష్యంతో

## ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

- నిబంధనలకు విరుద్ధంగా శ్రీలక్ష్మి గణేష్ రైస్‌మిల్ నిర్వహణపై కాలనీ వాసుల ఆగ్రహం

హుజూర్ నగర్ జూలై 25 (ప్రజా జ్యోతి): పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో ఉన్న శ్రీలక్ష్మి గణేష్ ఫార్ బాయిల్డ్ మోడ్రన్ రైస్‌మిల్ నుంచి వెలువడుతున్న విపరీతమైన బూడిద, పొట్టు కాలుష్యంతో పరిసర కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మిల్లు యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా పొట్టు, బూడిదను నిల్వ చేసేందుకు సరైన గదులు

మిగతా 2లో...

# కారు ఆక్సిడెంట్‌లో వ్యక్తి మృతి



**భువనగిరి,క్రైమ్ జులై 25:** (ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం లోని బై పాస్,వద్ద టు వీలర్ యాక్టివ పై,వెళ్తున్న 74సం గల శియా అసోసియేషన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు సయ్యద్ రజా హుస్సేన్ ఆబెదిని,టీ,జి,07ఏపీ 8092నెంబర్ గల ఆల్టో కారు అతి వేగం తో అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి ఢీకొట్టడం తో తలకు తీవ్ర గాయాలు అయ్యి రక్తం ఎక్కువ పోవడం తో స్పాట్ లోనే చనిపోవడం జరిగింది. ఈ సందర్భంగా భువనగిరి పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు..

# పేరుమోసిన అంతర్రాష్ట్ర క్రిమినల్ 'బిల్లా' ఆట కట్టించిన వన్ టౌన్ పోలీసులు

- నిందితుడి వద్ద 7.5 తులాల బంగారం స్వాధీనం
- వివరాలు వెల్లడించిన అడిషనల్ ఎస్పీ జి. రమేష్




**మిర్యాలగూడ, జులై 25,( ప్రజాజ్యోతి ):**
రెండు హత్య కేసులతో పాటు, చైన్ స్నాచింగ్లు, దోపిడీలతో బిల్లాగా చలామణి అవుతున్న అంతర్ రాష్ట్ర క్రిమినల్ షేక్ నాగుల్ మీరా ఆట కట్టించారుమిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు. శనివారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో జిల్లా అడిషనల్ ఎస్పీ జి.రమేష్ మిర్యాలగూడ ఇంచార్జ్ డిఎస్పి రవి లతో కలిసి నిందితుడిని హాజరు పరిచి కేసు వివరాలు వెల్లడించారు. ఈనెల 12న , మిర్యాలగూడ హౌసింగ్ బోర్డు కాలనీలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు అయిన వృద్ధురాలు ఇంటి ముందు ఉండగా యాక్టివా పై టోపీ ముఖానికి కర్చీఫ్ ధరించిన దుండగుడు వచ్చి ఏదో అడ్రస్ కావాలని ఆమెని మాటలతో మభ్యపెట్టి, కరివేపాకు కావాలంటూ కోరాడు. ఆమె కరివేపాకు ఇచ్చేందుకు ఇంట్లోకి వెళ్ళగా వెనుక నుండి వెళ్లి ఆమె మెడలో ఉన్న సుమారు 9 తులాల బంగారు నగలను ఎత్తుకు వెళ్లాడు. కేసును ఛాలెంజ్ గా తీసుకున్న వన్ టౌన్ సిఐ నాగభూషణరావు ఉన్నతాధికారుల ఆదేశాలతో సిసి ఫుటేజ్, సాంకేతిక ఆధారాలతో కేసును చేదించారు. నిందితుడు ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం నారాయణపురం కు చెందిన షేక్ నాగుల్ మీరా గా గుర్తించారు. కేసు విచారణలో భాగంగా నిందితుడు రెండు హత్యలతో పాటు ఆంధ్ర,కర్ణాటక రాష్ట్రాలలో అనేక దోపిడీలు చైన్ స్నాచింగ్లు లకు పాల్పడి 'బిల్లా' గా పేరుగాంచిన పాత నేరస్తుడిగా గుర్తించినట్లు తెలిపారు. తిరిగి శనివారం మరో చైన్ స్నాచింగ్ కు రిక్కీ వేస్తుండగా మిర్యాలగూడ ఫ్లైఓవర్ వద్ద అతడిని అదుపులోకి తీసుకొని అతను వద్ద 7.5 తులాల బంగారు నగలు, చైన్ స్నాచింగ్ కు ఉపయోగించిన యాక్టివా స్కూటర్, ఫోన్ ను రికవరీ చేసినట్లు తెలిపారు. కేసును చాకచక్యంగా చేదించిన వన్టౌన్ సిఐ ఎం నాగభూషణరావు, ఎస్సై ప్రవీణ్ కుమార్, పి ఎస్ ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ రాజారాం, కానిస్టేబుళ్లు నల్లగంతల శ్రీను, శీలం వెంకటేశ్వర్లు, గద్దల హుస్సేన్, బొంత రమేష్,బి.వీరబాబు, జి నరసింహ, బి ప్రసాద్ లను అడిషనల్ ఎస్పీ రమేష్ ప్రత్యేకంగా అభినందించారు.

# హరినామస్మరణతో మారుమోగిన దేవలమ్మ నాగారం

- ఆది మహావిష్ణు ఆలయంలో 'తొలి ఏకాదశి' వేడుకలు.. పోటెత్తిన భక్తజనం
- వైభవంగా సుదర్శన నరసింహా హోమం, ప్రత్యేక పూజలు







**చౌటుప్పల్, జులై 25 ( ప్రజా జ్యోతి ):** పవిత్రమైన తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారంలోని శ్రీ ఆది మహావిష్ణు దేవాలయానికి భక్తజనం పోటెత్తింది. తెల్లవారుజాము నుంచే భక్తులు వేలాదిగా తరలిరావడంతో ఆలయ ప్రాంగణమంతా హరినామ స్మరణతో మారుమోగింది. ఈ దివ్య పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణల నడుమ శ్రీ సుదర్శన నరసింహ హోమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారికి విశేష అభిషేకాలు, వివిధ రకాల పుష్పాలతో దివ్య అలంకారాలు చేసి ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు సుదీర్ఘమైన క్యూలైన్లలో ఓపికగా వేచి ఉండి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి,చండూరు ఆర్డీవో శ్రీదేవి, చౌటుప్పల్ ఎమ్మార్వో వీరబాయి తో పాటు ఎస్సై అజయ్ భార్గవ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన అధికారులకు ఆలయ కమిటీ ప్రతినిధులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేద పండితులు వారికి వేదాశీర్వచనంతో పాటు శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. పండుగ వేళ ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు క్యూలైన్ల నిర్వహణ, మంచినీటి సదుపాయం కల్పించి విరివిగా తీర్థప్రసాద వితరణ చేపట్టినట్లు ఆలయ కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి తెలిపారు.

# బూడిద, పొట్టు కాలుష్యంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

-నిబంధనలకు విరుద్ధంగా శ్రీలక్ష్మి గణేష్ రైస్‌మిల్ నిర్వహణపై కాలనీ వాసుల ఆగ్రహం



**హుజూర్ నగర్ జూలై 25 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో ఉన్న శ్రీలక్ష్మి గణేష్ ఫార్ బాయిల్డ్ మోడ్రన్ రైస్‌మిల్ నుంచి వెలువడుతున్న విపరీతమైన బూడిద, పొట్టు కాలుష్యంతో పరిసర కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మిల్లు యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా పొట్టు, బూడిదను నిల్వ చేసేందుకు సరైన గదులు ఏర్పాటు చేయకుండా బహిరంగంగా వదులుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గత నెల రోజులుగా మిల్లు నుంచి బూడిద, పొట్టు విచ్చలవిడిగా బయటకు వస్తుండటంతో పరిసర ప్రాంతాల్లో కాలుష్యం తీవ్రంగా పెరిగిందని వారు తెలిపారు. మిల్లుకు కనీసం ప్రహరీ గోడ కూడా లేకపోవడంతో బూడిద, పొట్టు రోడ్డుపైకి చేరుతున్నాయని పేర్కొన్నారు. హుజూర్‌నగర్--మిర్యాలగూడ రహదారిపై రాకపోకలు సాగించే వాహనదారుల కళ్లలో బూడిద పడటంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ కాలుష్యం కారణంగా పలుమార్లు రోడ్డు ప్రమాదాలు కూడా చోటుచేసుకున్నాయని స్థానికులు తెలిపారు. గతం లో మున్సిపల్ కమిషనర్ సతీష్‌కు ఫిర్యాదు చేయగా, ఆయన మిల్లు ప్రదేశాన్ని సందర్శించి కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలని యాజమాన్యాన్ని హెచ్చరించారు. అయితే, ఆ సూచనలను మిల్లు యాజమాన్యం పట్టించుకోకుండా యథేచ్ఛగా మిల్లును నిర్వహిస్తూ కాలుష్యాన్ని వెదజల్లుతోందని కాలనీ వాసులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో శనివారం పరిసర కాలనీ వాసులు మిల్లు యజమానిని నిలదీశారు. అక్కడికి చేరుకున్న మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి నరసింహారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గెల్లి రవి నిబంధనలకు విరుద్ధంగా మిల్లును నిర్వహించడం సరికాదని పేర్కొన్నారు. 15 రోజుల్లోగా కాలుష్య నివారణకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని మిల్లు యజమానికి సూచించారు. దీంతో కాలుష్య బాధితులు శాంతించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ యడ్ల విజయ్, శ్రీమన్నారాయణ, నాగేశ్వరరావు, ఆంజనేయులు, లాలయ్య, నరసింహ, శంకర్‌రావు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఇంటా ఒక మొక్క.. పర్యావరణానికి రక్ష

### - సర్పంచ్ నిరంజన్ గౌడ్



చౌటుప్పల్, జులై 25 (ప్రజా జ్యోతి): ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షిస్తేనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమ వుతుందని దండు మల్కాపురం గ్రామ సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్ అన్నారు. వనమహోత్సవంలో భాగంగా గ్రామంలో ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేసి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పెద్ద చెరువు వద్ద ఈత మొక్కలు నాటారు. గీత కార్మికులకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ఈత మొక్కలు ఔషధపరంగా కూడా ఎంతో ఉపయోగకరమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మీసాల నరసింహ, ఎక్సైజ్ సీఐ బాలాజీ నాయక్, ఎస్సై శంకర్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి పాల్వాయి రమాదేవి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## శివాలయం, ముత్యాలమ్మ దేవతలకు జలాభిషేకం



చింతలపాలెం, జులై 25 (ప్రజా జ్యోతి): తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని చింతల పాలెం మండల కేంద్రంలోని శివాలయం, బొడ్రాయి, ముత్యాలమ్మ దేవతలకు శనివారం మహిళలు భక్తిశ్రద్ధలతో జలాభిషేకం నిర్వహించారు. ఓం నమః శివాయ నామస్మరణతో ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, గ్రామ ప్రజల సుఖశాంతులు, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడగా, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. తొలి ఏకాదశి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు ప్రజల్లో భక్తి భావాన్ని, ఐక్యతను, ధార్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని భక్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, దేవాలయ చైర్మన్ కారంగుల హుస్సేన్, అర్చకులు మహేష్ శర్మ, లిఫ్ట్ చైర్మన్ గుడిసె వెంకటరెడ్డి, నాయకులు మల్రెడ్డి కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, వీరారెడ్డి మోహనరెడ్డి, చిలక యేసు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి

### - మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి



హాలియా, జులై 25 (ప్రజా జ్యోతి): ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కుఅత్యంత కీలకమైనదని, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటరు జాబితాలో చోటు కల్పించేలా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అత్యంత బాధ్యతాయుతంగా నిర్దేశిత సమయానికే పూర్తి చేయాలని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం హాలియా మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సర్ కార్యక్రమంపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, బిఎల్ఓలు వివిధ రాజకీయ పార్టీల బిఎల్ఏలు పాల్గొన్నారు. జాబితా సవరణ విధానాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. నూతన ఓటర్ల నమోదు ప్రక్రియతో పాటు, చిరునామాల్లోమార్పులు, పేర్లలోనితప్పుల సవరణలు, మరణించిన వారి పేర్ల తొలగింపు వంటి కీలక అంశాలను భారత ఎన్నికల సంఘం సూచించిననిబంధనలకులోబడి, అత్యంత పారదర్శకంగా, వేగవంతంగా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. సవరణ ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం, సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని స్పష్టం చేశారు. బిఎల్ఓలు, బిఎల్ఏలు సమన్వయంతో వ్యవహరిస్తూ, నిర్ణీత గడువులోగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి పూజలు



రామన్నపేట జులై 25 ( ప్రజా జ్యోతి) : తొలి ఏకాదశి నీ పురస్కరించుకొని శనివారం రామన్నపేట మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో భక్తులు పెద్ద సంఖ్యలు పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ పూజారి ఎం శ్రీనివాస్చార్యులు శ్రీదేవి మాట్లాడుతూ తెల్లవారుజాము నుండి భక్తులు ఆలయానికి విచ్చేసి పూజలు భజనలను నిర్వహిస్తూ అనంతరందీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకొని తీర్థప్రసాదాలు తీసుకొని గీత పారాయణము విష్ణు నామ శాస్త్ర పారాయణం ఘనంగా నిర్వహించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లవణ ఉపేంద్ర జానకి, నకరికంటి మొగులయ్య, కొంపెల్లి సుమలత సురేష్, కామిశెట్టి రాధా కిషన్, రాపోల్ రాజశేఖర్, సోమ నరసింహ చారి, కొత్త మాసు మధు శోభ, కొత్త మాసు శ్రీనివాస్ స్వాతి, ఎస్ శోభారాణి, గంజి నరేష్ లావణ్య, ఏలూరు శ్రీనివాస్, దుంత యాదగిరి, గుంటి శ్రీనివాస్,లవణం కిరణ్ ప్రియాంక, ఇందిరమ్మ, సులోచన, భక్తులు మహిళలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

## తొలి ఏకాదశి పర్వదినాన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ దంపతులు



మిర్యాలగూడ, జులై 25,( ప్రజాజ్యోతి ): తొలిఏకాదశిపర్వదినాన్నిపురస్కరించుకు శనివారంమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ), ఆయన సతీమణి మాధవి దంపతులు పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలునిర్వహించారు. ముందుగామిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో స్వామివారినిదర్శించుకునిప్రత్యేకఅర్చనలునిర్వహించారు. అనంత రం దామరచర్ల మండలం వాడపల్లి లోని ప్రసిద్ధ శ్రీ మీనాక్షి అగస్త్యేశ్వర స్వామి దేవస్థానం,శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లను సందర్శించిస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగామిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని,నియోజకవర్గంలో శాంతి,సుభిక్షాలు నెలకొనాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి స్వామివారిని ప్రార్థించారు. అనంతరం దేవాలయాల్లోనిర్వహించిన అన్నప్రసాదాల పంపిణీ కార్యక్రమంలో దంపతులు పాల్గొని భక్తులకుఅన్నప్రసాదాలను అందజేశారు. అనంతరం భక్తులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ తొలి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## నియోజకవర్గంలో పట్టణం, మండలాల కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం పూర్తి



మిర్యాలగూడ, జులై 25,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ నియోజకవర్గంలోని మిర్యాలగూడ పట్టణంతో పాటు, పలు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నియామకాన్ని శనివారం జిల్లా పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత విడుదల చేశారు. మిర్యాలగూడ పట్టణం వన్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కోడి రెక్క ఇంద్ర కుమార్, టూ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మోయిజ్, మిర్యాలగూడ మండల పార్టీ అధ్యక్షుడిగా గుండు నరేందర్ గౌడ్ ,దామరచర్ల మండల పార్టీ అధ్యక్షుడిగా కొర్ర నాగు నాయక్, వేములపల్లి మండల పార్టీ అధ్యక్షుడిగా ఆర్. రవీందర్ రెడ్డి లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నూతన అధ్యక్షులకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అభినందనలు తెలిపారు.

## సూర్య యాదవ్ పుట్టినరోజు సందర్భంగా పలకల పంపిణీ



నూతనకల్ ... జులై 25 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామంలో యువ నాయకులు చెవిటి సూర్య యాదవ్ పుట్టినరోజు సందర్భంగా అంగన్వాడి కేంద్రంలోని పిల్లలందరికి అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పలకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ మాట్లాడుతూ చెవిటి సూర్య ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని వారి జీవితంలో మరిన్ని ఉన్నత పదవులను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొల్క సైదులు యాదవ్, అంగన్వాడీ టీచర్లు,ఆయాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమమే శ్వాసగా..అభివృద్ధి పథంలో నాగార్జునసాగర్

**- పులిమామిడిలో అంగన్వాడీ కేంద్రం ప్రారంభం - కోలాహలంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు**

**- ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి**





**హాలియా,జూలై25(ప్రజా జ్యోతి):** ప్రజా సంక్షేమమే పరమావధిగా నాగార్జునసాగర్ నియోజకవర్గం అభివృద్ధి దిశగా వేగంగా ముందడుగు వేస్తోంది. అనుముల మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలో నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనాన్ని శనివారం ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు పథకం కింద పూర్తయిన నూతన గృహాల ప్రవేశం మహోత్సవంలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు మెరుగైన విద్య సముచిత పోషకాహారంతో పాటు ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపరిచి ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు.పండుగ వాతావరణం లో జరిగిన కార్యక్రమంలో హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకునూరి నారాయణ గౌడ్,కుందూరు వెంకట్ రెడ్డి,సర్పంచ్ మాలే అరుణ సత్యనారాయణ రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దు లు,,వార్డు మెంబర్లు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియలో హుజూర్‌నగర్ ఆదర్శంగా నిలుస్తుంది

**- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఇప్పటికే 98.04 శాతం పూర్తి**

**- రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య**



**గరిడేపల్లి,జూలై 25 (ప్రజా జ్యోతి):** హుజూర్‌నగర్ నియోజకవర్గంలో సర్ (ఎస్ఐఆర్) ప్రక్రియను వంద శాతం పూర్తి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందనిరాష్ట్రవికలాంగులకార్పొరేషన్ చైర్మన్,హుజూర్‌నగర్ అసెంబ్లీ కోఆర్డినేటర్ ముత్తినేని వీరయ్య తెలిపారు.శనివారం గరిడేపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ, నిరంతర పర్యవేక్షణతో నియోజకవర్గంలో ఇప్పటివరకు 98.04 శాతం సర్ ప్రక్రియ పూర్తి అయిందని వెల్లడించారు. మంత్రి గా బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ సర్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, 311 మంది బీఎల్ఏ లు,36 మంది సూపర్‌వైజర్లు,మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు,పార్టీ నాయకులతో పలుమా ర్లు సమీక్ష సమావేశాలు నిర్వహించారని చెప్పారు.ప్రతి రోజూ జూమ్ సమావేశాల ద్వారా పురోగతిని సమీక్షిస్తూ,అవసర మైన సూచనలు,సలహాలు ఇస్తున్నారని తెలిపారు.అవసరమైన చోట బీఎల్ఏల తో నేరుగా ఫోన్‌లో మాట్లాడి దిశానిర్దేశం చేయడం వల్లే ఈ స్థాయిలో పురోగతి సాధ్యమైందన్నారు.నియోజకవర్గంలోని మండల,గ్రామ శాఖ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మాజీ ప్రజాప్రతినిధుల సమన్వయంతో పెండింగ్ అంశాలను ఎప్పటికప్పుడు మంత్రి దృష్టికి తీసుకెళ్ల డం వల్ల 311 బూత్‌లకు 137 బూత్‌ల లో 100 శాతం ప్రక్రియ పూర్తయిందని తెలిపారు.మిగిలిన 174 బూత్‌లలో కూడా అతి స్వల్ప సంఖ్యలో ఓట్లు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని మొ త్తం నియోజకవర్గంలో కేవలం 1.96 శాతం మాత్రమే మిగిలి ఉందని,దానిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని ముత్తినేని వీరయ్య వెల్లడించారు.ఈ సమావేశంలో సర్పంచ్ నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీ టీసీ బాల్దూరు సందీప్,అబ్బిరెడ్డిగూడెం సర్పంచ్ ఎడవెల్లి ఉపేందర్ రెడ్డి,కొలిపాక లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటల సాగుతోనే రైతుకు భరోసా

**- కృషి విజ్ఞన కేంద్రం శాస్త్రవేత్త ఎ.కిరణ్‌ణ్**




**గరిడేపల్లి,జూలై 25(ప్రజా జ్యోతి):** ఆరుతడి పంటల సాగుతోనే రైతుకు భరోసా అని గడ్డిపల్లి కృషి విజ్ఞన కేంద్రం శాస్త్రవేత్త ఎ.కిరణ్ సూచించారు.శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో రైతులకు ఆరుతడి పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు నుంచి సెప్టెంబర్ వరకు వర్షాభా వం తీవ్రత పెరిగే అవకాశం ఉంద ని ఎల్-నినో ప్రభావం యాసంగి సీజన్ వరకు కొనసాగవచ్చని తెలిపారు.జిల్లాలోని 23 మండలాల్లో లోటు వర్షపాతం నమోదైన నేపథ్యంలో రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని సూచించారు.భూగర్భ జలాలు వేగంగా అడుగంటుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో బోరుబావుల కింద వరి సాగును తగ్గించి,ఆరుతడి పంటలసాగును రైతులుప్రోత్సహించాలనిఅన్నారు.వరి,పత్తి వంటిఅధికనీటిఅవసరమున్నపంటలకుబదులుగాపప్పుధాన్యాలు,చిరుధాన్యాలు,నూనెగింజలు,కూరగాయలు,ఉద్యాన పంటలను సాగు చేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు రైతులకు మెరుగైన ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ కటికం వేణు,ప్రోగ్రామ్ అసిస్టెంట్ ఎ.నరేష్, వ్యవసాయ విస్తరణ అధికారి మనోజ్ కుమార్, చైతన్య డీమ్డ్ టు బీ యూనివర్సిటీ విద్యార్థులు రితిక, స్నేహవల్లి, సుచరిత, పాల్గొన్నారు.

# నారుమళ్లు.. ఎండుతున్నాయ్

**నిరంతరాయంగా కరెంటు ఇవ్వాలి**

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మల్లేష్**




**మిర్యాలగూడ, జులై 25, ( ప్రజాజ్యోతి ):** ఎల్‌నినో ప్రభావం వల్ల ఆశిం చిన స్థాయిలో వర్షాలు కురవక భూగర్భ జలాలు అడుగంటిన పరిస్థితి లో పోసిన నారు మడికి విద్యుత్ సరఫరా సవ్యంగా లేక నారు మళ్ళుఎండిపోతున్నాయని వెంటనే 24 గంటలు నిరంతరాయంగా కరెంటు ఇచ్చి రైతాంగాన్ని కాపాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బి కార్ మల్లేష్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వల్ల వర్షాలు వెనుకపట్టుపట్టాయని ఈ క్రమంలో నార్లు పోసిన రైతులు ఇబ్బంది పడుతున్నారని వారు తెలిపారు. బోరు మోటార్లు నడపడానికి అవసరమైన నాణ్యమైన విద్యుత్ సరఫరా లేకపోవడం తో రైతులు ఆందోళన చెందుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. .కేవలం 12 గంటలే విద్యుత్ సరఫరా చేయటం వల్ల తడిపి న నారు మడులు మళ్లీ తడపాల్సి వస్తుందని మిగితా నార్మల్ లకు నీరందే పరిస్థితి లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు . ప్రభుత్వం రోజుకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నమని ప్రకటనలు చేయటం తప్ప క్షేత్రస్థాయిలో కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని వారు అన్నారు. కరెంటు కోసం రైతులు రాత్రి వేళలో కూడా పొలాల్లోనే గడుపుతున్నారని విద్యుత్ వచ్చిన వెంటనే మోటర్లు ఆన్ చేయాల్సి రావడంతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని వాపోయారు. గంటల తరబడి ఎదురుచూసినా మధ్యలో కరెంట్ నిలిచిపోవడంతో సాగు పనులు అస్తవ్యస్తమయాయని వారు తెలిపారు. విద్యుత్ సరఫరా పై రైతులు పలుమార్లు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ అధికారులు స్పందించడం లేదని విమర్శించారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కూడా లేకపోవడం వల్ల సమస్య మరింత జటిలంగా మారిందని తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచడం లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించడం, విద్యుత్ సరఫరాకు నిర్దిష్ట షెడ్యూల్ ప్రకటించడం,ఫిర్యాదులపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. కొత్తగా వ్యవసాయ మోటార్ల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు మంజూరులు ఇచ్చినా అవసరమైన మెటీరియల్ లేకపోవడంతో పనులు నిలిచిపోయాయని దీనివల్ల కనెక్షన్లు రాక రైతులు అదనపు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వివరించారు. ప్రభుత్వ యంత్రాంగం స్పందించి తక్షణ ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని లేనియెడల రైతాంగంతో ఉద్యమాలు చేపట్టాల్సిందే వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో ఆయనతోపాటుగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి సిపిఎం పట్టణ కార్యదర్శి మల్లు గౌతమ్ రెడ్డి సిఐటియు నాయకులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



**గరిడేపల్లి,జూలై25(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోనీ పొనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి, నల్లగొండజిల్లాలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న శ్రీ మారోజు సుధాకర్ తన తండ్రి మారోజు జోగయ్య జ్ఞాపకార్థం విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటికం వేణు పాల్గొని దాతను అభినందించారు.ఈ సందర్భంగా వేణు ఆయన మాట్లాడుతూ, జిల్లాలోనే అత్యధిక ప్రభుత్వ ఉద్యోగులు ఉన్న గ్రామంగా పొనుగోడు గుర్తింపు పొందిందని, అందుకు పాఠశాలే కారణమని పేర్కొంటూ “పాఠశాలయే మన దేవాలయం” అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు.మారోజు సుధాకర్ సోదరుడు శ్రీనివాస్ మాట్లాడుతూ,తమ తండ్రి విద్యకు ఇచ్చిన ప్రాధాన్యతతోనే తమ కుటుంబంలో 40 మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు మదనాచారి, ఇన్‌చార్జి హెచ్‌ఎం కట్ట శ్రీను, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీ ఉత్తరగిరి కరుణా లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం- మాండ్ర కక్కి రేణి ప్రత్యేక పూజలు ప్రత్యేక పూజలు



నార్కట్ పల్లి, జులై 25 ( ప్రజా జ్యోతి): శనివారంతోలి ఏకాదశి సందర్భంగా అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తర పల్లి నరసింహాచార్యులు చో ల్లేటి పవన్ కుమారా చార్యులు ఆధ్వర్యంలో శ్రీ ఉత్తరగిరి కరుణాలక్ష్మీ నరసింహ స్వామికి పంచామృత అర్చనలు అభిషేకాలు కనులవిందుగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మాండ్ర కక్కిరేణి ఉత్త టూర్ పిల్లిగూడెం నార్కట్ పల్లి వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తొర్రూర్‌లో ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు



తొర్రూరు, జులై 25 (ప్రజా జ్యోతి) తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం తొలి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభాత సేవతో పాటు శనివారం కూడా కలిసి రావడంతో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ ప్రధాన అర్చకులు యాదగిరి చార్యులు ఆలయ అర్చకులు ఆషాఢ మాసంలో వచ్చే తొలి ఏకాదశి తిధిని తొలి ఏకాదశిగా శయన ఏకాదశిగా జరుపుకుంటారని ఆలయ అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు తెలిపారు ఆలయ ప్రాంగణంలో శనివారం సందర్భంగా భక్తులకు ప్రత్యేక శాశ్వత ప్రసాద వితరణ బిజ్జాల హరిశంకర్ నాగలక్ష్మిల సహకారంతో కుమారుని శరత్ శ్రేయసి ల వివాహము సందర్భంగా ప్రసాద వితరణ చేశారు సాయంత్రం ఆలయంలో వికాస తరంగా ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం తో పాటు విష్ణు సహస్రనామ పారాయణ చేశారు ఇందులో భక్తులు పాల్గొన్నారు.

## లోక సుబక్షితగా ఉండాలి..



కురవి,జూలై,25,(ప్రజాజ్యోతి), మహబూబాద్ జిల్లా,కొరివి మండలం శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా లోక సుబక్షితగా ఉండాలని సమృద్ధిగా వర్షాలు పాడి పంటలతో పచ్చగా దేశ అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో దేవాలయంలో మంత్రవేదాలతో కమిషన్ ఆదేశాల మేరకు మహాన్యసంపూర్యక ఏకాదశ రుద్రాభిషేకం వరపూజ కార్యక్రమం ఆలయ అర్చనమేలచే జరిపించదమైనది. ఇందుకోసం ప్రత్యేకంగా జలాలు తెప్పించి నిర్వహించదమైనది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొన్ని రవీందర్ రెడ్డి దంపతులు,ధర్మకర్త బాలగాని శ్రీనివాస్,చిన్నం గణేష్,బిక్షపతి,జనార్దన్ రెడ్డి,శక్రు నాయక్,గ్రామపంచాయతీ సర్పంచ్ లక్ష్మీ రాజు నాయక్ దంపతులు, మహబూబాద్ డిఆర్‌ఓ,కొరవి ఎమ్మార్వో విజయ,రూలర్ సీఐ అంజలి,కొరవి ఎస్సై సతీష్,ఆలయ అర్చకులు పెనుగొండ అనిల్ కుమార్,శ్రీను అయ్యగారు,విజేయఅయ్యగారు,రమేష్, తేజ అయ్యగారు లు పాల్గొన్నారు.

# రామాలయంలో ఆధ్యాత్మిక శోభ.. వైభవంగా తొలి ఏకాదశి పూజలు





చౌటుప్పల్,జూలై 25 ( ప్రజా జ్యోతి ): తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కొయ్యలగూడెంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు కన్నులపండువగా సాగాయి. వేకువజాము నుంచే అర్చకులు స్వామివారికి విశేష అభిషేకాలు, దివ్య అర్చనలు జరిపారు. ఈ సందర్భంగా పవిత్ర ఏకాదశి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సాయంత్రం వేళ మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ శ్రీస్వామివారి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కోలాహలంగా సాగింది. భక్తులు నీరాజనాలు అర్పించి స్వామివారిని దర్శించుకోగా, ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో అలరారింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కొలను మధుసూదన్, ఉపాధ్యక్షుడు సురుకంటి మోహన్ రెడ్డి, కార్యదర్శి అలె శ్రీనివాస్, కోశాధికారి పి. హరేకృష్ణ, స్థానిక సర్పంచ్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శిథిలావస్థలో రూ.14 లక్షల స్మశానవాటిక

### ప్రజాధనం వృథా అయిందా?

డోర్నకల్ జులై 25 ప్రజా జ్యోతి: సీరోల్ మండలం ఉప్పరిగూడెం గ్రామంలో ప్రజల అవసరాల కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు రూ.14 లక్షల వ్యయంతో నిర్మించిన స్మశానవాటిక ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా మారిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ పనులు పూర్తిస్థాయిలో పూర్తి కాకుండానే నిలిచిపోవడంతో కాలక్రమేణా భవనం దెబ్బతిని, ప్రస్తుతం వినియోగానికి అనర్హంగా మారిందని వారు తెలిపారు. స్మశానవాటిక ప్రాంగణం మొత్తం పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలతో కప్పుకుపోయి అడవిని తలపించే పరిస్థితి నెలకొంది. ప్రజలకు చివరి యాత్రలో గౌరవప్రదమైన వసతులు కల్పించాల్సిన ప్రదేశం నిర్లక్ష్యానికి గురవడం బాధాకరమని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రజాధనంతో చేపట్టిన అభివృద్ధి పనులు ఈ స్థాయిలో నిర్లక్ష్యానికి గురికావడం ప్రభుత్వ యంత్రాంగం పర్యవేక్షణ లోపాన్ని సూచిస్తోందని వారు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు గ్రామాన్ని సందర్శించి స్మశానవాటిక పరిస్థితిపై సమగ్ర పరిశీలన నిర్వహించాలని, నిర్మాణ పనులు ఎందుకు అసంపూర్తిగా నిలిచిపోయాయనే అంశంపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. నిర్మాణంలో జరిగిన లోపాలు, నిధుల వినియోగంపై వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చి, నిర్లక్ష్యానికి బాధ్యులైన గుత్తేదారులు మరియు సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అదేవిధంగా శిథిలావస్థలో ఉన్న స్మశానవాటికను అత్యవసర ప్రాతిపదికన పునర్నిర్మించి, ప్రజలకు సురక్షితమైన, పూర్తి స్థాయి వసతులతో అందుబాటులోకి తీసుకురావాలని ఉప్పరిగూడెం గ్రామ ప్రజలు అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.

# పత్రికలలో కథనాలు వచ్చిన పై అధికారులు మాట వినని గ్రామ అధికారి..

**అధికారుల ఆదేశాలను బేఖాతరు చేసిన కురవి గ్రామ కార్యదర్శి..?**

**వీరభద్ర మినీ ఫంక్షన్ హాల్‌పై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్..**

కురవి,జూలై,25,(ప్రజాజ్యోతి), కురవి మండల కేంద్రంలోని శ్రీ వీరభద్ర స్వామి మినీ ఫంక్షన్ హాల్ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించబడుతున్నప్పటికీ,సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఎంపీడీవో,ఎంపీఓ ఇచ్చిన ఆదేశాలను కూడా గ్రామ కార్యదర్శి అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు.స్థానికుల కథనం ప్రకారం, ఫంక్షన్ హాల్‌కు తగిన పార్కింగ్ స్థలం లేకపోవడంతో శు భకార్యాల సమయంలో వాహనాలు ప్రధాన రహదారులపైనే నిలిపివేస్తున్నారు.దీంతో తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని,అత్యవసర వాహనాల రాకపోకలకు కూడా ఆటంకం ఏర్పడుతోందని వారు చెబుతున్నారు.అలాగే ఫంక్షన్ హాల్‌కు అవసరమైన అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు,ఫైర్ ఎన్‌ఓసీ వంటి అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయాన్ని అధికారులు పరిశీలించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రాత్రి వేళల్లో అధిక శబ్దంతో డీజేలు,మైకులు వినియోగించడం వల్ల వృద్ధులు,విద్యార్థులు, చిన్నారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. అదేవిధంగా ఫంక్షన్‌ల అనంతరం మిగిలిపోయే ప్లాస్టిక్ వ్యర్థాలు,ఆహార పదార్థాలను రోడ్లు, డ్రైయినేజీల్లో పడేయడం వల్ల అపరిశుభ్ర వాతావరణం నెలకొంటోందని,దోమలు,ఈగలు పెరిగి డెంగీ,మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.హౌస్ పర్మిషన్‌తో నిర్మించిన భవనాన్ని వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నారనే ఆరోపణలపై కూడా అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.గ్రామపంచాయతీ పన్నులు,ట్రేడ్ లైసెన్స్,ఫైర్ సేఫ్టీ,కాలుష్య నియంత్రణ తదితర అంశాలపై సంబంధిత శాఖలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.నిబంధనలు పాటించని ఫంక్షన్ హాల్స్‌పై భారీ జరిమానాలు విధించడం, అవసరమైతే సీజ్ చేయడం,పార్కింగ్ వసతి లేని హాల్స్ లైసెన్సులను రద్దు చేయడం,రాత్రి 10 గంటల తర్వాత డీజేలు,మైకుల వినియోగంపై ఉన్న నిబంధనలను కఠినంగా అమలు చేయాలని స్థానికులు కోరుతున్నారు.